

అనుదినం.. జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్

08 పేజీలు | శనివారం 18 నవంబర్ 2023 | www.navatelangana.com

బోధన్‌లో బీఆర్ఎస్ పార్టీని ఓడించాలి

- జేఏసీ కన్వీనర్ గోపాల్ రెడ్డి
- బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన ఉద్యమ నాయకులు

8లో...



సాగునీరొచ్చేదెలా..?

- అధ్వాన్నంగా ఘన్‌పూర్ సమీపంలో కాలువ దుస్థితి
- ఎన్నికలలో ఇరిగేషన్ అధికారులు బిజీబిజీ
- నీరందక రైతుల ఆందోళన

8లో...



బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్కటే..

- కాంగ్రెస్‌కు ఓటేయండి
- మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్‌రావు చౌహాన్
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



5లో...

ఫర్టిలైజర్ వ్యాపారులు లైసెన్స్ కలిగి ఉండాలి

- జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్

నవతెలంగాణ-బోధన్

వ్యవసాయ సంబంధిత పురుగుమందులు, విత్తనాలు విక్రయించే ఫర్టిలైజర్ వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలో బోధన్ డివిజన్ ఫర్టిలైజర్ వ్యాపారులు, సొసైటీ సీఈఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రతి డీలర్స్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఫారం 0 లైసెన్స్ ఇంక్లూజన్ చేసుకోవాలన్నారు. మిగతా 2లో...

ఎన్నికల ఏర్పాట్లపై ఆరా

- సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు సమీక్ష చేపట్టారు. రాష్ట్ర జనరల్ అబ్జర్వర్ అజయ్ వి.నాయక్, ఐఏఎస్, రాష్ట్ర పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా ఐపీఎస్ శుక్రవారం సాయంత్రం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)కు చేరుకోగా, జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు వారికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. కలెక్టర్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్‌తో పాటు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు గౌతమ్‌సింగ్, సుబ్రా చక్రవర్తి, లలిత్ నారాయణ్ సింగ్ సందు, పోలీస్ అబ్జర్వర్ రుతురాజ్‌లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రాష్ట్ర పరిశీలకులకు వివరించారు.

జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు సమీక్ష చేపట్టారు. రాష్ట్ర జనరల్ అబ్జర్వర్ అజయ్ వి.నాయక్, ఐఏఎస్, రాష్ట్ర పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా ఐపీఎస్ శుక్రవారం సాయంత్రం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)కు చేరుకోగా, జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు వారికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. కలెక్టర్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్‌తో పాటు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు గౌతమ్‌సింగ్, సుబ్రా చక్రవర్తి, లలిత్ నారాయణ్ సింగ్ సందు, పోలీస్ అబ్జర్వర్ రుతురాజ్‌లతో మిగతా 2లో...



ఎన్నికల ఏర్పాట్లపై ఆరా తీస్తున్న రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- భారీ మెజారిటీతో గెలిపించాలి
- ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-దోమకొండ

సీఎం కెసిఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఆయన్ను భారీ మెజారీటీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతామణిపల్లి, ముత్యంపేట్, లింగుపల్లి, గొట్టుముక్కుల, సంగమేశ్వర్, అంచనూర్, సీతారాంపల్లి, అంబరిపేట్ గ్రామాలలో బీఆర్ఎస్ కామారెడ్డి అభ్యర్థి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తరపున గ్రామాలలో పర్యటించి రోడ్‌షో నిర్వహించి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత సీఎం కెసిఆర్ ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని, దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అనేక పథకాలు తీసుకొచ్చిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్నికలు వచ్చిన్నందున కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామలలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమానికి రైతుబంధు, రైతుబీమా 24 గంటల ఉచిత విద్యుత్ అందించి ఆదుకుంటున్నారని తెలిపారు. వచ్చే ఉగాది నుంచి మహిళలకు ఆసరా పింఛన్లు, రైతులకు రైతుబంధు పెంచుతామన్నారు. మిగతా 2లో...



ముత్యంపేట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న విప్

నేడు ఎల్లారెడ్డికి

ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ రాక

- బహుజన రాజ్యాధికార సభను విజయవంతం చేయాలి
- బీఎస్పీ జిల్లా నాయకుల వెల్లడి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం నిర్వహించే బహుజన రాజ్యాధికార సభకు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా వస్తున్నారని బీఎస్పీ జిల్లా నాయకుల వెల్లడించారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. సభను ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డి అసెంబ్లీలో జమున రాథోడ్ వెంకట్‌ను, కామారెడ్డి అసెంబ్లీలో ఉడుతవార్ సురేష్ గౌడ్‌ను గెలిపించాలని కోరారు. సభకు పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు, స్వేరోస్, ఆర్ఎస్‌పి అభిమానులు, జమున రాథోడ్ అభిమానులు వచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బిఎస్‌పి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బట్టెంకి బాల్ రాజు, ఎల్లారెడ్డి బీఎస్‌పి అసెంబ్లీ అభ్యర్థి జమున రాథోడ్ వెంకట్, కామారెడ్డి బీఎస్‌పి అభ్యర్థి ఉడుతవార్ సురేష్ గౌడ్, కాన్షీరాం, సాయిబాబ, సురేష్, నరేష్, మోహన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

జాజాల సురేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

- మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

జాజాల సురేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలను కలిసి వారితో పాటు మట్టిని మోసారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, జడ్పీటీసీ ఉషగౌడ్, ఎల్లారెడ్డి సొసైటీ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ప్యాలల రాములు, అనిల్ నాయక్, బబ్లు, గంగారెడ్డి, పాండు, నాగం సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ అందజేత



కుట్టు మిషన్‌ను అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-పిట్లం

లయన్స్ రీజియన్ చైర్మన్ కొసిగే శంకర్ పుట్టినరోజు వేడుకలలో భాగంగా మండల కేంద్రానికి చెందిన నగేష్ కుటుంబానికి కుట్టు మిషన్ అందజేసినట్టు లయన్స్ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని హరిజన్ వాడకు చెందిన నగేష్ ఇల్లు కొద్ది నెలల క్రితం ఆహుతి కావడంతో ఇంటిలోని వంట సామాగ్రి, బట్టలు, కుట్టు మిషన్‌తో సహ కాలి బూడిద కావడంతో లయన్స్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు కొంత నగదు డబ్బులు, బట్టలు, వంట సామాగ్రి అందజేసి కుట్టు మిషన్ సైతం అందిస్తామని వాగ్దానం మేరకు అందించినట్టు తెలిపారు. కుట్టు మిషన్ అందజేసి తమ కుటుంబానికి ఆసరాగా నిలిచినందుకు రీజియన్ చైర్మన్ శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వీర హనుమాన్ యువజన సంఘం సభ్యులు



బీఆర్ఎస్‌లో చేరిన సంఘం సభ్యులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని వీర హనుమాన్ యువజన సంఘం సభ్యులు, ఎడపల్లి ఎంపీటీసీ మనిషారెడ్డి ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంపీటీసీ మనిషారెడ్డి పార్టీ బలోపేతానికి చేసిన కృషిని ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ అభినందించారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నా సీఎం కెసిఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని, కెసిఆర్‌ను గెలిపిస్తే కామారెడ్డి అభివృద్ధి మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి తీగల తిరుమలగౌడ్, ఎంపీపీ శారద నాగరాజ్, మండల అధ్యక్షుడు గండ్ర మధుసూదన్ రావు, సిడిసి చైర్మన్ ఐరన్ నరసయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుచాల శేఖర్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు నర్సారెడ్డి, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పార్టీ అధ్యక్షులు, మహిళ కార్యకర్తలు సీనియర్ నాయకులు, గ్రామాల ప్రజలు, వివిధ నాయకులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పలుచోట్ల కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-విలేకరుల బృందం

రెంజల్ : మండలంలోని బాగేపల్లి గ్రామంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జోరుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.సుదర్శన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు శుక్రవారం పార్టీ ప్రచారాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో సాయిరాం, నాగయ్య, ప్రవీణ్ గౌడ్, వినయ్, సాయమ్మ, లక్ష్మి, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సాటాపూర్ గ్రామంలో..

మండలంలోని సాటాపూర్ గ్రామంలోని ప్రతి వార్డులో పెద్ద ఎత్తున విస్తృత ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు జావీద్ ఉద్దీన్, మండల



గాంధారి : ప్రచారం చేస్తున్న నాయకులు

సీనియర్ నాయకులు లచ్చేవార్ నితీన్, పాలకవర్గ సభ్యులు కంఠం గంగారాం, గొల్ల శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చుక్కపూర్‌లో జోరుగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం..

మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో, తండాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రె స్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్‌ను భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో శుక్రవారం ఉదయం విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందినట్టు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. గ్రామానికి చెందిన దూదేకుల ఇంతియాజ్ (25) అనే యువకుడు ఉదయం తన సొంత పౌల్ట్రీ ఫార్మ్ వద్దకు వెళ్లాడు. అక్కడ ఇంతియాజ్ సింగిల్ ఫేస్ గల స్తంభానికి కరెంటు పెదుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు.



మృతిచెందిన ఇంతియాజ్

వెంటనే అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు కుటుంబ సభ్యులు మృతి చెందిన విషయాన్ని గుర్తించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

భార్య అఫ్రీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఆరు నెలల క్రితమే వివాహమైంది. మృతుడికి భార్య, తల్లితండ్రులున్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్‌లో చేరుతున్న పలువురు

నవతెలంగాణ-పెద్దకొడపగల్

మండలంలోని వడ్లం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 10 మంది శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వీరికి ఎంపీపీ ప్రతాపరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉండి ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులై తాము అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీలోకి చేరినట్టు వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ దేశాయ్, వడ్లం సర్పంచ్ నగేష్ మలిగొండ, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, కోఆప్షన్‌మెంబర్ జాఫర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖండేరావు పటేల్, గుండెరావు పటేల్, బీఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ రమేష్, వీరేశం పాల్గొన్నారు.

స్పెషల్ ర్యాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా కేటాయించాం

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

నవతెలంగాణ- కామారెడ్డి

జుక్కల్ నియోజకవర్గంలో 17 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున అదనంగా కావలసిన బ్యాలెట్ యూనిట్లకు గాను స్పెషల్ ర్యాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా కేటాయించామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ సిస్టం ద్వారా ర్యాండమైజేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాలట్ యూనిట్ల పంపిణీలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు ఉండకూడదనే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టిందని, తద్వారా ఏ బ్యాలట్ యూనిట్, వి.వి.ఫై. ఫ్యాట్ ఎక్కడికి వెలుతుందో ఎవరికీ తెలియదని అన్నారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య జుక్కల్ నియోజకవర్గానికి తరలించి అక్కడ శనివారం రాజకీయ పక్షాల సమక్షంలో పరిశీలించి స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరుస్తారన్నారు.

ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 21, 22 తేదీలలో యంత్రాల నిర్వహణ, మాక్ పోలింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. 23, 24 తేదీలలో ఈ.వి.ఎం, వివి ప్యాట్ల కమీషనింగ్ చేస్తామన్నారు. 10 పోలింగ్ బూతులకు ఒక సెక్టోరల్ అధికారులను నియమించామని, వారు యంత్రాల నిర్వహణ తీరును, సమస్యలను పరిష్కరిస్తారన్నారు. 29న డిస్ట్రిబ్యూషన్ రోజు యంత్రాల నిర్వహణపై ఏవైనా సందేహాలుంటే తెలియపరుస్తారని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లపై ఆరా

-మొదటిపేజీ తరువాయి

భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రాష్ట్ర పరిశీలకులకు వివరించారు. జిల్లాలోని నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 21 మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటీలో ఉన్నందున రెండు చొప్పున బ్యాలెట్ యూనిట్లను వినియోగించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, తదనుగుణంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి అదనపు బ్యాలెట్ యూనిట్లను కేటాయించామని అన్నారు. ఇప్పటికే అన్ని సెగ్మెంట్లకు ఈవీఎంలు, పోలింగ్ సిబ్బంది కేటాయింపులకు సంబంధించిన ర్యాండమైజేషన్ సైతం పూర్తయ్యిందని తెలిపారు. 80 సంవత్సరాలకు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 1310, నలభై శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యాంగ ఓటర్లు 1050 మంది ఇంటి నుండి ఓటు వేసేందుకు వీలుగా దరఖాస్తులు చేసుకున్నారని, ఈ మేరకు వారి ఇళ్ల వద్దకే బృందాలను పంపించి ఓటింగ్ జరిపేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్న మరో 7733 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఫారం-12 అందించారని కలెక్టర్ రాష్ట్ర పరిశీలకుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో చేపడుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర పరిశీలకులు ఆరా తీశారు.

కామారెడ్డి : జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయవలసిందిగా భారత ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ వి నాయక్ జిల్లా యంత్రాంగానికి సూచించారు. శుక్రవారం మినీ సమావేశ మందిరంలో భారత ఎన్నికల కమిషన్ ప్రత్యేక పోలింగ్ పరిశీలకులు దీపక్ మిశ్రాతో కలిసి ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ, జిల్లాకు నియమించిన సాధారణ పరిశీలకులు చీఫాన్ అర్జుర్ వర్చువాయో, జగదీష్, పోలీస్ పరిశీలకులు అబ్దుల్ ఖయ్యుమ్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు మాట్లాడుతూ పోలింగ్ ప్రాంతాలలో అవాంచనీయ ఘటనలు జరిగినచో వెంటనే స్పందించి తక్షణమే ఆ ప్రాంతానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చేలా బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకునేలా తగిన వాతావరణాన్ని కల్పించాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు.

ఫర్టిలైజర్ వ్యాపారులు లైసెన్స్ కలిగి ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రతి వారం జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మండల అధికారి, వ్యవసాయ సంచాలకులు వారంలో 10 షాప్‌ల వారీగా తనిఖీలు చేసి యాప్‌లో అప్ డేట్ చేయాలని సూచించారు. కావున ప్రతి సొసైటీ, ప్రైవేట్ డీలర్లు మందుల రిపోర్ట్‌ను రోజు వారీగా అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ బోధన్ ఇంచార్జ్ ఏడీఏ సంతోష్, మార్క్‌ఫెడ్ డిఎం రంజిత్‌రెడ్డి, ఇఫ్కో, ఐపీఎల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్బన్ అసెంబ్లీకి బ్యాలెట్ యూనిట్ల తరలింపు

- పర్యవేక్షించిన కలెక్టర్, అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

శాసనసభ ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన భద్రత నడుమ శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుండి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డిల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎం ల తరలింపు ప్రక్రియ నిర్వహించారు. సప్లిమెంటరీ రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ బ్యాలెట్ యూనిట్లను అర్బన్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.మకరందుకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రానికి తరలించి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా బ్యాలెట్ యూనిట్లను తరలించారు. వాస్తవానికి ఇప్పటికే అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవీఎంల తరలింపు పూర్తయ్యింది. అయితే నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్లో 21 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండడంతో పోలింగ్ నిర్వహణ కోసం అదనపు బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటు చేయడం అనివార్యమైంది. దీంతో అర్బన్ సెగ్మెంట్ కు ఇదివరకు కేటాయించిన 361 బ్యాలెట్ యూనిట్లతో పాటు ప్రస్తుతం సప్లిమెంటరీ రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 361 బ్యాలెట్ యూనిట్లను కేటాయించారు. ఈ ప్రక్రియలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.


ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతు

విద్య, విజ్ఞాన యాత్రలో ఆల్ ఫోర్స్ లిటిల్ నేషనల్ విద్యార్థులు


విద్య, విజ్ఞాన యాత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యా విజ్ఞాన యాత్రలో భాగంగా ఆల్‌ఫోర్స్ లిటిల్ నేషనల్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం పలుచోట్ల సందర్శించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్, అగ్నిమాపక, తపాలా ,పలు ఆసుపత్రులను సందర్శించారు. విద్యార్థులు వారిని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సామాజిక అవగాహన పెరుగుతుందని అధ్యాపకులు తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఓటరు స్లిప్‌ల పంపిణీ


స్లిప్‌ల పంపిణీ చేస్తున్న బిఎల్వోలు

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బిఎల్వోలు ఓటరు స్లిప్ లను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ వారి వారి పేర్లను గుర్తించి ఓటర్ స్లిప్ లను ఓటర్లకు అందజేశారు. మండలంలోని కొత్తపల్లి, రెంజర్ల, వెంచిర్యాల గ్రామాల్లో సైతం ఓటరు స్లిప్ ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బిఎల్వోలు వసంత, జ్యోతి, అమిన బేగం, వాణి, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను, ప్రజాస్వామిక వాదులను గెలిపించాలి

- మతతత్వవాదులను ఓడించాలి
- సీపీఐ (ఎం) పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కమ్యూనిస్టులను ప్రజాస్వామిక వాదులను గెలిపించాలి అని మతతత్వవాదులను ఓడించాలని సీపీఐ(ఎం)నిజామాబాద్ జిల్లా పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం

నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న రాజకీయ పరిస్థితులను చర్చించి రాబోయే ఎన్నికల్లో పార్టీ తీసుకునే ఎత్తుగడలపై నిర్ణయం తీసుకున్నామన్నారు. పార్టీ నిర్ణయానికి అనుగుణంగా మత్తత్వవాదులను ఓడించటానికి లౌకిక శక్తులను బలపరచడంతో పాటు పార్టీ నిర్ణయించిన వ్యక్తులకు పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు . ప్రజాసంఘాల కార్యకర్తలు సహకరించాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ పోటీ చేసే 19 స్థానాల్లో అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేయోభిలాషులు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. సమస్యలను పరిష్కరించటంతో పాటు రైతాంగం, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించే వారికి తగిన భద్రత, రక్షణ కల్పించే వారికి ఆదరించాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, పలుపు వెంకటేష్, పెద్ది వెంకట్ రాములు, సుజాత, నన్నేసాబ్, కొండ గంగాధర్, జంగం గంగాధర్, పెద్ది సూరి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

లిక్కర్‌ను తరలిస్తున్న ఆటో పట్టివేత

- కేసు నమోదు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూరు దేగాం రోడ్డు మార్గంలో గస్తీ నిర్వహిస్తుండగా శుక్రవారం ఒక ఆటోలో లిక్కర్ తీసుకొని వెళ్తున్న సిద్ధాపూర్‌కు చెందిన రామోజీ విట్టల్ పట్టణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బందికి చిక్కారు. వెంటనే ఆయన్ను అరెస్టు చేసి లిక్కర్ సీజ్ చేసి ఆటోతోపాటు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేవారు. 12.06 లీటర్ల లిక్కర్‌తో పాటు ఆటో రిక్షాను సీజ్ చేశారు. ఈ తనిఖీలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్టీవెన్సన్, సబ్ ఇన్‌స్పెక్టర్స్ ఏ. గంగాధర్, ప్రమోద్, చైతన్య, చంద్రమౌళి కానిస్టేబుల్స్ వికాస్ గౌడ్ ,సందీప్ ,దేవిదాస్ నరేష్ పాల్గొన్నారు.


లిక్కర్ ఆటోను పట్టుకున్న పోలీసులు

ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారుల అవగాహన సదస్సు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ లోని కంప్యూటర్ సైన్స్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులకు ఒక్కరోజు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఎం.యాదగిరి హాజరై ప్రోగ్రాం అధికారులకు, వాలంటీర్లకు సామాజిక బాధ్యతలు స్వచ్ఛభారత్, పర్యావరణ రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ ఆరతి, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మహేందర్, డాక్టర్ సంపత్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ స్వప్న తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త ప్రొఫేసర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.


మాట్లాడుతున్న అధికారులు

జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్‌లో ధర్మారం విద్యార్థులు మొదటి స్థానం కైవసం


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు ఇందులో డిచ్ పల్లి మండలం లోని ధర్మారం (బీ) లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థినిలు అండర్ -17 ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ సంగీత తెలిపారు. అనంతరం విద్యార్థినిలను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కిషన్, తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, పిఈటీ జోష్ణ, హౌస్ టీచర్స్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డి సంఘం సభ్యులకు మద్దతు కోరిన షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పట్టణంలోని గంగస్థాన్ ఫేస్-1లో నగేష్ రెడ్డి నివాసంలో కాలనీవాసులతో రెడ్డి సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసి వారి మద్దతు కోరారు. వారు కూడా సానుకూలంగా స్పందించి తమ మద్దతు తెలిపారు. అనంతరం దుబ్బ రెడ్డి సంఘంలో ఆకుల లలిత ఆధ్వర్యంలో లక్కం రెడ్డి తన 200 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలవాలంటే రెడ్డి సామాజిక వర్గాని మద్దతు తప్పనిసరిని, వారు ఎవరికైతే మద్దతు ఇస్తారో వారికి గెలుపు అవకాశాలు ఎక్కువ ఉంటాయని అన్నారు. రెడ్డి సామాజిక వర్గం దానధర్మాల్లో ప్రజల మంచి చెడుల్లో ముందు వరుసలో ఉండి సహాయం చేస్తారని, అలాంటి మీరు సంపూర్ణ మద్దతు తెలిపాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

జగన్ ఆధ్వర్యంలో 300 మంది చేరిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో జగన్ ఆధ్వర్యంలో 300 మంది యువకులు వరకు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రం నుంచి అర్గుల్ గ్రామం వరకు జగన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి గెస్ట్ హౌస్‌లో ఆయన మాట్లాడుతూ భూపతిరెడ్డికి దమ్ముంటే కేసీఆర్‌ను తిట్టమనండి అని సవాల్ విసిరారు. ఆర్డిఓ ఆఫీస్‌లో నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి అఫిడవిట్లో 45 కోట్ల వైట్ చూపించాడని, ఇంకా బ్లాక్ ఎంత ఉందో అని ఆరోపించారు. భూపతి రెడ్డి ప్రచారంలో భాగంగా ఆస్తులు అమ్ముకున్నానని అంటున్నాడని, ఆయన్ను నమ్మకూడదని తెలిపారు. ఆస్తులు గత నాలుగు సంవత్సరాల కింద అమ్ముకొని హైదరాబాదులో ఆస్తులను కూడగట్టుకున్నాడని అన్నారు. అనంతరం పార్టీలో చేరిన యువకులందరికీ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంచాల విమల రాజు, జడ్పిటిసి తనుజ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్, అర్గుల్ సింగిల్ విండో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, జక్రాన్‌పల్లి ఎంపిటిసి రూపాల గంగారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీ కార్యకర్తలు

రేషన్ దుకాణాల్లో 9రకాల వస్తువులను అందజేస్తాం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శుక్రవారం పార్టీ మేనిఫెస్టోను ప్రకటించారని, వచ్చే నేలా కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇందల్వాయి మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్ అన్నారు. ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా 6 గ్యారంటీల కార్డులను ప్రజలకు , మహిళలకు వివరిస్తూ గత ప్రభుత్వా తీరును ఎండగట్టారు.ప్రతి ఇంటికి మహాలక్ష్మి పేరుతో ప్రతినెల 2500 పింఛన్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణం, గృహజ్యోతి పేరుతో ఎస్సీ ఎస్టీ లకు6లక్షలు, ఇతరులకు 5లక్షలతో గృహ నిర్మాణం,తో పాటు రైతులకు 24గంటల పాటు ఉచిత విద్యుత్, రేండు లక్షల రూపాయల రూణ మాఫీ తో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు.ప్రజలు ఈ నేలా 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి చేతి గుర్తుకే ఓటు వేయాలని కోరారు.ఎక్కడ ప్రచారం నిర్వహించిన ప్రజల్లో మంచి స్పందన వస్తోందని ఈసారి రూరల్ లో కాంగ్రెస్ గెలవడం ఖాయమన్నారు. మెనిఫేస్టో తో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వస్తుందని నవీన్ గౌడ్అన్నారు.ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, వాచర్ మల్లయ్య, తుప్ప సాయిలు, వీరయ్య, గంగారం, జంగిలి లక్ష్మి, కర్ప మోహన్, డాక్టర్ పరమేష్, నాయని సాయిలు, గుండా సుదర్శన్ మండల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కమీషన్లు వచ్చే పనులే చేసింది

- కాంగ్రెస్ పార్టీ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పట్టణంలోని ముదిరాజ్ గల్లి (పోచమ్మ గల్లి బొబ్బిలి వీధి) లో నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం పాదయాత్ర చేస్తూ అందరిని ఆప్యాయతగా కలుస్తూ ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తమ సమస్యలు పరిష్కరించుకోవాలి అని ఓట్లు అడుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ మాట్లాడుతూ..పట్టణంలో ఏ గల్లికి వెళ్లిన ప్రజలందరూ సమస్యలతో ఏ కరువు పెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం అభివృద్ధి చేశామంటున్నారని, వాళ్లకమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేశారని తెలిపారు. బిజెపి ఏమో అబద్ధాలు చెబుతూ నీ అకౌంట్లో 15 లక్షలు వేస్తాం, లక్షల ఉద్యోగాలు ఇస్తాం అని మాయమాటలు చెప్పి యువతను కులాల మతాల పేరిట రెచ్చగొట్టి వాళ్ళ భవిష్యత్తును నాశనం చేస్తుందని అన్నారు. కేంద్రంలో 10 సంవత్సరాల నుండి అధికారంలో ఉండి ఏం అభివృద్ధి చేశారో చెప్పండి.. ప్రభుత్వ ఆస్తులు అమ్ముకోవడం తప్ప వేరే మార్గం తెలియదు. అని అన్నారు. ప్రజల సొమ్ము దోచుకోవడం తన మిత్రులైన ఆదానీ అంబానీలకి పంచడం వల్ల వారు బాగుపడ్డారు తప్ప దేశ ప్రజలు గాని తెలంగాణ ప్రజలు గాని బాగుపడలేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధిలో పోటీ పడాలి తప్ప అవినీతిలో కాదు అని అన్నారు. రాష్ట్రంలో ఆడబిడ్డలు ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి కేసీఆర్ పాలనలో దాపురిం చిందని, రాష్ట్రం మొత్తంలో బెల్ట్ షాపులు వైన్ షాపులు పెట్టి ప్రజలను తాగుబోతులుగా చేస్తున్నారని, ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని తెలిపారు. మిగులు రాష్ట్రంగా తెలంగాణను అప్పగిస్తే తెలంగాణలో ఏం జరిగిందో అర్థం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నగర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ

అభివృద్ధి, సంక్షేమాలను ఇంటింటికీ వివరించాలి

- మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరిం చాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాం త్ రెడ్డి అన్నారు. శుక్రవారం పలువురు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆ ర్ఎస్ పార్టీలో చేరారు. వేల్పూర్ మండలం రామన్నపేట మాజీ సర్పంచ్ సోము సాయన్న కార్యకర్తలు, మోతె గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిరాం, సీనియర్ నాయకు లు మల్కన్న పార్టీలో చేరారు. అంక్సాపూర్ గ్రా మం నుండి జక్కుల సంతోష్ ఆధ్వర్యంలో 15 మంది యువకులు, లక్కొరా గ్రామం చిన్నారెడ్డి ఆధ్వర్యంలో 10 యువకులు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామం నుండి విశ్వ బ్రాహ్మణ యువజన సంఘం సభ్యులు పార్టీలో చేరారు. వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు మంత్రి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి కేసీఆర్ సహకారంతో గ్రామాల్లో జరిగి న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటిం టికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో బూత్ ఇంచార్జిలా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తున్నారు. ఓటర్లకు గ్రామంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నారు. గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి ప్రశాంత్ రెడ్డినీ మరోసారి ఆశీర్వదించాలని కోరుతున్నారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే మోసపూరిత వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని, అభివృద్ధి చేసిన వ్యక్తిని కడుపులో పెట్టుకొని కాపాడుకోవాల్సిన బాధ్యత ఓటర్ల పై ఉందని అవగాహన కల్పిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరి పచ్చలనడుకుడ వాసులు

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

వేల్పూర్ మండలం పచ్చలనడుకుడ గ్రామానికి చెందిన సచిన్, రమేష్, శశాంక్, నవనీత్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం మోర్తాడ్ లోని ప్రజా నిలయంలో పార్టీల చేరిన వారికి సునీల్ కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లతోపాటు, అభయ హస్తం మేనిఫెస్టోను ప్రజలకు విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరోసారి దీవించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- బిగాల గణేష్‌గుప్త
- హారతులతో స్వాగతం పలికిన మహిళలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిగా గణేష్ గుప్త శుక్రవారం 16, 17డివిజన్‌లలోని గౌతమ్ నగర్, దుబ్బా లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిజామాబాద్‌లో జరిగి అభివృద్ధి గురించి కేసీఆర్ నాయకత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మరింత అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావాలన్న కారు గుర్తుకి ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. స్థానిక యువత కోసం ఐటి హబ్ నిర్మాణం చేసి ఉద్యోగాలు కల్పించామని, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే నిరంతరం జాబ్ మేళాలు నిర్వహించి యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. మరోసారి దీవించండి మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ మాయవార్ సవిత రాజు, కో ఆప్షన్ మెంబర్ చంద్ర కళ, మాజీ కార్పొరేటర్ మాయవార్ సాయిరాం, నాయకులు మాయవార్ సంతోష్, మాయవార్ శివ,16 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పంచరెడ్డి సురేష్, పంచరెడ్డి అనిత, పంచండ్డి లక్ష్మణ్, మధుకర్ రెడ్డి, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాల అర్సపల్లి లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాల ని గెలిపించి అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ ముచుకుర్ లావణ్య, నాయకులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బిగాల గణేష్ గుప్త

ప్రగతి నగర్‌లో బిగాల సోదరీమణుల ప్రచారం

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేష్ గుప్త సోదరీమణులు వాణి, రాణి ప్రగతి నగర్‌లో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాలని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మేయర్ ఆకుల సుజాత, 6వ డివిజన్ కార్పొరేటర్ శివలింగారి ఉమారాణి, ఆకుల హేమలత, చంద్ర కళ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బిగాల సోదరీమణులు

నియోజకవర్గంలో ఎనలేని అభివృద్ధి చేశాం

- ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- అడుగడుగునా ప్రజనీరాజనం

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంతో పాటు తానాకుర్తి, కులాస్‌పూర్, కంజర్ తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే బాజిరెడ్గి గోవర్ధన్ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ప్రజలు డప్పువాయిద్యాలు, పూలదండలతో ఘన స్వాగతం పలికారు. నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ గత పాలకులు రూరల్ నియోజకవర్గంను నిర్లక్ష్యం చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ తొమ్మిదిళ్ల పాలనలో ఎనలేని అభివృద్ధి చేశామని అన్నారు. నియోజకవర్గానికి కావాల్సిన నిధులు దాదాపుగా అందించానని, ఒక్క కంజర గ్రామపంచాయతీకి దాదాపు మూడు కోట్ల పైబడి రూపాయలు అభివృద్ధి కొరకు అందించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలించినప్పుడు మూడు నుంచి నాలుగు గంటల కరెంటు ఇస్తే రైతులకు రాత్రిపూట వెళ్లి విద్యుత్ షాక్, పాము కాటు కి గురై చనిపోయేవారని అన్నారు. మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే నాలుగు గంటలు కరెంటు ఇస్తామని చెబుతుందని, ఇప్పటికైనా ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ధరణిని రద్దు చేస్తామని అనడం హాస్యాస్పదమని అన్నారు.

రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క పెన్షన్ దారుడికి విడుతల వారీగా 5000 రూపాయలు పెంచనున్నట్లు చెప్పారు. కేసీఆర్ వచ్చాకే రాష్ట్ర ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందని, ఎక్కడ చూసినా భూముల రేట్లు కూడా గణనీయంగా పెరిగి దేశంలోనే అత్యున్నత రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని అన్నారు. అలాగే ధాన్యం దిగుబడిలో దేశంలోనే మన రాష్ట్రం అతి త్వరలో మొదటి స్థానం చేరుకుంటుందని తెలిపారు. అలాగే రేవంత్ రెడ్డి పై ఘాటు విమర్శలు చేశారు. ఆయనకు వ్యవసాయం గురించి తెలియదని, ఆయన మాటల మాంత్రికుడని ఎంతతోసేపు ప్రజలను మోసగించాలని చూసే వ్యక్తి తప్ప ప్రజలపై ప్రేమ లేదని అన్నారు. మూడు గంటల కరెంటు ఇస్తామని చెప్పిన ఘనుడు ఆయనని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతుందని, అన్నదమ్ముల కలిసుంటే ఓర్వలేకనే తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చిచ్చు పెడుతూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రధానమంత్రి రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని,రాష్ట్రానికి రావాల్సిన నిధులను కూడా రానివ్వకుండా చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వారికి గుణపాఠం చెప్పి టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేసి తనను మూడోసారి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. తన గుర్తు కారు గుర్తుని మొదటి నెంబర్ లో ఉంటుందని, కచ్చితంగా దానికి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను ప్రజల మనిషినని, మీకోసం ఇంటి తలుపులు 24 గంటలు తెరిచి ఉంటాయని ఏ కష్టం వచ్చినా మీ గోవర్ధన్ ఉంటాడని మర్చిపోవద్దని అన్నారు. ప్రతిపక్ష నాయకులకు కేవలం ఎన్నికల సమయంలోనే చుట్టపు చూపుగా వస్తుంటారని తెలిపారు. తనకు కుల రాజకీయాలు మత రాజకీయాలు తెలియదని, నా కులం, మతం ప్రజలేనని అన్నారు. రుణమాఫీ విషయంలో కూడా కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు అడ్డుపడి రుణమాఫీ జరగకుండా చేశారని, దళిత బందు కూడా అలాగే చేశారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లతా కన్నీరామ్, జెడ్పిటిసి కమల నరేష్ సర్పంచులు రవి, ముత్యంరెడ్డి, సిద్దార్థ, సాయి రెడ్డి, ప్రకాష్ చైర్మన్లు ఉమాపతిరావు, చంద్రశేఖర్ రెడ్డి, నిమ్మల మోహన్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒక్కటే..

- మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్‌రావు చౌహాన్
- కాంగ్రెస్‌కు ఓటేయండి
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



మాట్లాడుతున్న మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌చౌహాన్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్‌లోగల శ్రవణ్ గార్డెన్ నుండి పెర్కిట్ చౌరస్తా, మామిడిపల్లి చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్ వరకు శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి అశోక్ రావు చౌహన్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ రెడ్డి 2000 వేల బైక్ ర్యాలీతో పాత బస్టాండ్‌వద్ద కార్నర్ మీటింగ్‌కు వచ్చారు. ఈసందర్భంగా మహారాష్ట్ర మాజీ సిఎం అశోక్ రావు చౌహన్ మాట్లాడుతూ...బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒకటేనని, ఈ మూడు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని, కాబట్టి ఓటర్లు ఆలోచించి కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. బీఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే ఓట్లు చీలిపోతాయని ఆయన చెప్పారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడగానే రైతులకు రు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం రాజస్థాన్, కర్ణాటకలో అమలు చేసిందన్నారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అదే ఊపులో మహారాష్ట్రలో సైతం గెలుస్తామని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తుందని, ప్రతి గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు కచ్చితంగా ఇస్తుందని పేర్కొన్నారు. అంతకుముందు ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్యేను తరిమికొట్టే సమయం దగ్గర పడిందని, ఏ గ్రామం వెళ్లిన ఎవరు కూడా సంతోషంగా లేరని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ రావడం ఖాయమని,ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. ఏ ఒక్క గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ లు కట్టలేదని, కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు మాత్రమే ఉన్నాయని ఆయన చెప్పారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, ఇది పేద ప్రజల ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సుమారు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ముప్కాల్ : కాంగ్రెస్‌పార్టీ కండువాలు వేస్తున్న సునీల్‌కుమార్

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని రెంజర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.. శుక్రవారం రెంజర్ల గ్రామ మాజీ ఉప సర్పంచ్ బాస మల్లేష్, మాజీ వార్డ్ సభ్యులు బాస దాసు, గంగాధర్, శేఖర్ మరికొంత మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ముప్కాల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముత్యం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పలు సంఘాల సభ్యులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకులు మనోహర్ రెడ్డి, అనిల్, నిఖిల్, గంగారెడ్డితోపాటు పలువురు కాంగ్రెస్‌లో చేరినట్టు తెలిపారు ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని ప్రజల్లో వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. నిరుపేదల పక్షాన ఉండే కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా తాము పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

నీళ్లు అడుక్కునే కర్మ లేకుండా చేశాం

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-మోర్తాడ్

రైతులు తమ పంట పొలాల్లోకి నీరు అందించడానికి అడుక్కునే కర్మ లేకుండా 365 రోజులు నీటి సౌకర్యం కల్పించే విధంగా చేశామని బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాలెం తిమ్మాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత పాలనలో రైతులు లీకేజీ నీటిని అడుక్కునే దుస్థితి ఉండేదని, వరద కాలువ, కాకతీయ కాలువకు 365 రోజులు నీటి సౌకర్యాన్ని ఉంచుతూ పంట పొలాల్లోకి నిత్య నీటిని అందించే విధంగా నీటి సౌకర్యం కల్పించామని అన్నారు. లీకేజీ నీటి కోసం రైతులు ఉద్యమం చేసిన నీరు అందించలేని పాలకులు రైతులను మభ్యపెట్టే పయత్నం చేస్తున్నారని మాయమాటలు నమ్మి ప్రతిపక్షాలకు ఓటు వేయొద్దని అన్నారు. కాలేశ్వరం నీటిని రివర్స్ పంపిణీ ద్వారా వరద కాలువ ద్వారా ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్ట్‌కు తెచ్చిన ఘనత ఉందని తెలిపారు. పడీత్ భూములు సైతం పంట భూములుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. ఇంటింటికి తాగునీరు అందించామని అన్నారు. పెదవాగులో చెక్ డాములు నిర్మించి నీటి నిలువ ద్వారా భూగర్భ జలాలు పెంచే ప్రయత్నం చేశామని, 65 కోట్లతో తిమ్మాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. కాంగ్రెస్ బిజెపి పాలిత రాష్ట్రాలలో 24 గంటల కరెంటు సౌకర్యం కల్పించకుండా అప్పటికి తెలంగాణలో 24 గంటల కరెంటు ఉచిత పథకాలతో రైతులను మభ్యపెట్టుతూ మాయమాటలు చెబుతున్నారన్నారు.

గిరిజనులను అక్కున చేర్చుకునే పార్టీ కాంగ్రెస్

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్
- మానాల తండాల్లో ప్రచారం



ప్రచారంలో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

గిరిజనులను ఆదుకుని అక్కున చేర్చుకునే పార్టీ కాంగ్రెస్ అని, పేద గిరిజన వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల దాని పరిధిలోని తండా పంచాయతీల్లో సునీల్ కుమార్ ఎన్నికల ప్రచార నిర్వహించారు. మానాల గ్రామంలోని స్కూల్ తాండ దేవాగతండా, చింతామణి తాండ, అడ్డ బార్ తాండ, ఈదైడి తాండా మరో 18 తండాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులను ఆదుకొని అక్కున చేర్చుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పేద గిరిజన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలిస్తామని, గిరిజనులను వ్యవసాయ రంగంలో ఉన్నతులుగా తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహిళలకు 500 కే గ్యాస్ ఇస్తామని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలిపారు.పంట పెట్టుబడి సాయం రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.15వేలు అందిస్తామని అన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులు పంపిణీ

నవతెలంగాణ-బాల్కొండ



ఓటర్ స్లిప్పులు అందజేస్తున్న బీఎల్ఓలు

శాసనసభ ఎన్నికలలో భాగంగా అధికారులు మమ్మురంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఓటర్ స్లిప్పులను మండల అధికారులు, బిఎల్‌ఓలు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఓటర్ స్లిప్పులతో పాటు ఓటర్ గైడెన్స్ బుక్, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికంగా నిర్భయంగా ఓటు వేయాలని కరపత్రాలను ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, బిఎల్వోలు పాల్గొన్నారు.

నలంద హై స్కూల్లో నేడు మాదిరి ఎన్నికలు

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలోని మామిడిపల్లి నలంద హై స్కూల్ లో నేడు విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ (మాదిరి ఎన్నికలు) నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల పట్ల అవగాహన కల్పించడం కోసం, ఓటు యొక్క ప్రాధాన్యత, ఎన్నికల నియమావళి అభ్యర్థికి కావలసిన అర్హతలు, ఓటు హక్కుకు కావలసిన అర్హతలు తెలియజేసేందుకు పాఠశాలలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ నిర్వహిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి ఎన్నికల్లో పాల్గొని సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని తెలిపారు. ఈ ఎన్నికలు నిర్వహించి ఇందులో విజయం సాధించిన విద్యార్థులను హెడ్ బాయ్,హెడ్ గర్ల్ గా నియమిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ సాగర్ తెలిపారు.

సౌత్‌జోన్ టోర్నమెంట్‌లో మంచి ప్రతిభ కనబరచాలి

- మహిళల కబడ్డీ పోటీలను ప్రారంభించిన రిజిస్ట్రార్ యాదగిరి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రిజిస్ట్రార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో అంతర్ కళాశాలల మహిళల కబడ్డీ సెలక్షన్స్ -2023 పోటీలు యూనివర్సిటీ క్రీడా మైదానంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఏం.యాదగిరి శుక్రవారం ప్రారంభించారు.అనంతరం రిజిస్ట్రార్ మాట్లాడుతూ క్రీడలు దేశ ఔన్నత్యాన్ని సూచిస్తాయని, క్రీడాకారులు గెలుపు, ఓటమిలను, సమానంగా స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ పోటీలు మానసిక ఒత్తిడిని ఉపసంహరించి, మనస్సును దృఢంగా ఉంచుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ అరతి అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు, క్రీడా స్ఫూర్తితో క్రమశిక్షణ కలిగి ఉత్తమ క్రిడాకారులుగా ఎదగాలని యూనివర్సిటీకి, రాష్ట్రానికి, దేశానికి, పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టాలని పేర్కొన్నారు. సెలక్షన్ అయిన విద్యార్థులకు తెలంగాణ యూనివర్సిటీ తరపున సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో మంచి ప్రతిభని కనబరిచాలని సూచించారు. ఈ సెలక్షన్ అయిన వర్సిటీ మహిళా జట్టు ఈనెల 22 నుండి 26 తేదీల్లో తమిళనాడు రాష్ట్రంలోని అలగప్ప యూనివర్సిటీ కరైకుడిలో పాల్గొంటుందని తెలిపారు. ఈ సెలక్షన్ లో వర్సిటీ క్రీడా విభాగాం డైరెక్టర్ డాక్టర్ జి బాలకిషన్,వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, వర్సిటీ క్రీడా విభాగ సహాయఆచార్యులు(కాంటాక్ట్) డాక్టర్ బి.ఆర్ నేత జూనియర్ అసిస్టెంట్ నరేష్ జాదవ్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

అధ్యాపకులకు అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు అప్పగింత



అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు తీసుకున్న అధ్యాపకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో పలువురు అధ్యాపకులకు అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలను యూనివర్సిటీ ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ ఆదేశాలను సారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. యాదగిరి శుక్రవారం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. డాక్టర్ కె.వి.రమణాచారి అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా పదోన్నతి అందజేశారు. డాక్టర్ పి. సమత అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్‌కి చైర్ పర్సన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ నియమించారు. డాక్టర్ గాజుల దయాకర్ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడి డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ హైదరాబాద్ చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీలో బాధ్యతలు అప్పగించారు.డాక్టర్ చల్ల మల్ల వెంకటేశ్వర్లు డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఉస్మానియా యూనివర్సిటీకి చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ తెలంగాణ యూనివర్సిటీగా నియమించారు. డాక్టర్ పాత నాగరాజు అసోసియేట్ ప్రొఫెసర్ డిపార్ట్‌ంట్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్స్‌కి హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలు ఇచ్చారు. డాక్టర్ ఎన్. స్వప్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్స్‌కి చైర్ పర్సన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్, డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలు అప్పగించారు.

ఓట్ల కోసం వరాల జల్లులు

- ప్రత్యర్థి కంటే ఎక్కువే చేస్తామంటూ హామీలు



నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గ యందు అసెంబ్లీ ఎన్నికలలో త్రిముఖ పోటీ నెలకొంది. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, బిజెపి అభ్యర్థిగా పైడి రాకేష్ రెడ్డి పోటీలో ఉన్నారు. ఓట్లు రాబట్టుకోవడానికి బరిలో ఉన్న అభ్యర్థులు గ్రామ అభివృద్ధి కమిటీ, కుల సంఘాలకు, యువజన ,మహిళ ఉద్యోగ సంఘాలు, ముస్లిం మైనారిటీలకు వరాలజల్లు కురిపిస్తున్నారు. మీకేం కావాలో చెప్పండి నేను ఎమ్మెల్యేగా గెలవగానే మీ పనులన్నీ చేసి పెడతానంటూ హామీలు గుప్పిస్తున్నారు. నియోజకవర్గ వర్గ పరిధిలోని ఆర్మూర్ పట్టణంతో పాటు నందిపేట్, మాక్లూర్, డొంకేశ్వర్, ఆలూర్ మండలాల్లో ఉన్న కుల సంఘాల ప్రతినిధులను, గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులను, యువజన సంఘాల ప్రతినిధులను ప్రతినిత్యం కలుస్తూ వారి డిమాండ్లను తీరుస్తామంటూ మెప్పించే పనిలో బిజీగా ఉన్నారు. ఆయా సంఘాల ప్రతినిధులు సైతం అంది వచ్చిన అవకాశాన్ని జార విడుచుకోవద్దని ఆలోచనతో మూడు పార్టీల ప్రతినిధులతో వేరువేరుగా మంతనాలు చేస్తున్నారు. తమ గ్రామాల్లో కాలనీలకు. కుల సంఘాల భవన నిర్మాణాలకు స్థలాలు నిధుల కేటాయింపు తదితర విషయాలపై స్పష్టమైన హామీ తీసుకుంటున్నారు. అభ్యర్థులు సైతం తమను గెలిపిస్తే వారికి ఏమేం చేయాలనుకుంటున్నారో ఏకరువు పెడుతున్నారు. ప్రస్తుత ఎన్నికలలో తమ పార్టీ మేనిఫెస్టోను వివరించడమే కాకుండా గతంలో తమ ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను సైతం వివరిస్తూ ఓట్లు రాబట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే మూడు పార్టీల్లో అభ్యర్థులు తమ డిమాండ్లను అంగీకరించడంతో ఆయా సంఘాల ప్రతినిధులు ఆనందంగా ఉన్నప్పటికీ మరి వారి సంఘ సభ్యుల ఓట్లు ఎవరిని గెలిపిస్తాయో అన్న విషయంలో స్పష్టత లేకపోవడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఏ చిన్న అవకాశాన్ని వదులుకోకుండా తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ గెలుపే ధ్యేయంగా ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తుండడంతో రసవత్తరంగా మారింది..

వలసలను ప్రోత్సహిస్తున్న నేతలు....

జిల్లాలోని నియోజకవర్గంలో ప్రచారం జోరందుకుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు తమతో ఉన్న నాయకులు ఉన్నట్టుండి పార్టీలు మారుతున్నారు.. ఉదయం ఒక పార్టీ నుండి సాయంత్రం మరో పార్టీకి వెళ్లడంతో జంపింగ్‌లతో నేతలు ఆందోళనలకు గురవుతున్నారు. బీఆర్ ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రచారంలో ఉన్న అభ్యర్థులు తమకు అనుకూలంగా లేని గ్రామాలు, మండలాలను గుర్తించి వారితో చర్చిస్తూ కావలసిన పనులను చేసి పెడతామని చెబుతున్నారు.. తాము గెలిచిన తర్వాత వారికి కీలకమైన పదవుల్లో అవకాశం ఇస్తామని హామీలను గుప్పిస్తున్నారు. భారీ ఎత్తున డబ్బులను ఖర్చు చేస్తున్నారు. మరి కొంతమంది పదవుల ఆశతో పార్టీ మారుతున్నారు. నిత్యం అన్ని పార్టీలలో ఈ వలసలు కొనసాగుతున్నవి. పూర్తి స్థాయిలో నియోజకవర్గంలో తమకు అనుకూల వాతావరణం ఉండేలా ఈ ఏర్పాట్లను చేసుకుంటున్నారు. పోటీల్లో ఉన్న అభ్యర్థులు తమకు అవసరం కావడంతో ఈ వలసలను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారు..

మతోన్మాద పార్టీలను ఓడించండి

- సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి రంగారావు



మాట్లాడుతు రాష్ట్ర కార్యదర్శి రంగారావు

నవతెలంగాణ-ఆర్మూర్

మతోన్మాద పార్టీలను ఓడించాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి రంగారావు ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో మత రాజకీయాలను చేస్తు దేశవిశ్చిన్నానికి పూనుకుంటు ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్న బీజేపీ, జంటగా నడుస్తున్న బీఆర్ఎస్, ఎంఐఎం లను ఓడించాలని, ప్రజాస్వామిక వాదులను, ప్రగతిశీల శక్తులను గెలిపించాలని అన్నారు. శుక్రవారం పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో సీపీఐ(ఎంఎ) ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో, డివిజన్ కార్యదర్శి దేవారం అధ్యక్షతన జరిగిన ఎన్నికల అవగాహనా సదస్సులో ఇయన ముఖ్యతిధిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు మతోన్మాదఫాసిజం ఒకవైపు ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తుల మధ్య జరుతున్నాయని అన్నారు. మోడీ, కేసీఆర్‌ల బంధం రహస్య ఒప్పంధాల బంధం అని ఈ ఇద్దరి వల్ల రాష్ట్రం అంతిమంగా దేశం అధోగతి పాలు అవుతుందని అన్నారు. మోడీ తమ ఫాసీజంతో మేధావుల్ని, కళాకారులను నిర్బంధించి జైల్లో పెడుతున్నారని అన్నారు. కేసీఆర్ రాష్ట్రంలో తన నియంతృత్వ పోకడలతో ప్రశ్నించే వారిని జైలుకు పంపుతున్నారని తెలిపారు. బీజేపీ, ఎంఐఎం మతం అడ్డుపెట్టుకొని, బీఆర్ఎస్ ప్రాంతీయతత్వాన్ని అడ్డుపెట్టుకొని జనం మధ్య తగాదాలు పెడుతూ తమ రాజకీయ వ్యామోహం, ధనదాహంను తీర్చుకుంటున్నారని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాలు లేవని అందుకే నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా రని అన్నారు. సంక్షేమ పథకాలు అంటేనే గులాబీ కార్యకర్తలకే అన్నట్టు చేశారని తెలిపారు. తెలంగాణ ప్రజలు చైతన్యంతో అలోచించ వలసిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో ప్రజాపంథా రాష్ట్ర సెక్రటరియట్ సభ్యులు ప్రభాకర్, రాష్ట్ర నాయకులు రామకృష్ణ, జిల్లా నాయకులు ముత్తేన్నలు ప్రశాంగించారు. జిల్లా నాయకులు రమేష్, రాజేశ్వర్, ఏపీకేఎస్ జిల్లా అధ్యక్షులు సురేష్, జిల్లా కార్యదర్శి బాబన్న, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కిషన్, పీఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెక్క, కమ్మర్ పల్లి మండల కార్యదర్శి అశోక్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు నరేందర్, జిల్లా కార్యదర్శి యస్ .దుర్గా ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుమతి లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్

నవతెలంగాణ-ఆర్మూర్

అనుమతి లేకుండా అడ్మిషన్లు చేసుకుంటూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రియదర్శిని బి.ఎడ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఏం నరేందర్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో యూనివర్సిటీకి సంబంధం లేకుండా విద్యార్థుల నుండి విచ్చలవిడిగా లక్షలలో ఫీజులు వసూలు చేస్తూ కనీస సౌకర్యం లేని ప్రియా దర్శిని బి.ఎడ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.. పరీక్ష ఫీజుల విషయంలోనూ అనేక ఫీజులను వసూలు చేస్తున్నారని వారు అన్నారు. ప్రయోగశాలలు లేకుండానే అధ్యాపకులను నియమించకుండానే క్లాసులు జరపకుండానే నడుస్తున్న ప్రియదర్శిని బి.ఎడ్ కళాశాల గుర్తింపును పూర్తిగా రద్దు చేయాలని యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్.దుర్గాప్రసాద్ ,ఏరియా ప్రధాన కార్యదర్శి డి.నిఖిల్, ఏరియా నాయకులు మమత, దీపక్, శివ, కార్తిక్, శివాని తదితరులు పాల్గొన్నారు.

c m y k

కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా

- మరోసారి ఆశీర్వదించండి
- జుక్కల్ బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్ షిండే

నవతెలంగాణ-మద్నూర్

ప్రతీ పేద కుటుంబాలకు ఆదుకునేందుకు కేసీఆర్ బీమాతో ప్రతి ఇంటికి ధీమా చేకూరుతుందని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తామని.. ప్రజలు మరోసారి ఆశీర్వదించి కేసీఆర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని జుక్కల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంత్ షిండే తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మద్నూర్ మండలంలోని పెద్దఎక్లారా, తడి ఇప్పర్గా, కరగ్, మేనూర్, లచ్చన్, సుల్తాన్‌పేట్, షేకాపూర్ తదితర గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించి ప్రజలకు హామీ ఇచ్చారు. కారుగుర్తుకు ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించి కేసీఆర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. సౌభాగ్యలక్ష్మి పేరుతో అర్హులైన పేద కుటుంబాల మహిళలకు నెలకు రూ.3000 జీవన భృతి అందిస్తామన్నారు. రూ.400కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని, ఆసరా పెన్షన్ల పెంపు, అన్నపూర్ణ పథకంలో భాగంగా అందరికీ సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. పేదలకు ఇల్లు ప్రస్తుతం అమలవుతున్న హౌసింగ్ పాలసీ చక్కగా ఉంది కనుక దాన్ని యధావిధిగా కొనసాగిస్తామని అన్నారు. రైతు బంధు పథకాన్ని 10 వేల నుండి 12 వేల రూపాయలకు పెంపుతో అమల్లోకి తీసుకువస్తామని, ప్రతి సంవత్సరం రైతుబంధు పథకం పెంపుతో మొత్తం పదహారువేల ఇస్తామని తెలిపారు. అనాథ పిల్లలకు ప్రత్యేక పాలసీ పథకం అమలు చేస్తామని చెప్పారు. ఉద్యోగులకు సీపీఎస్‌పై అధ్యయన కమిటీ ఏర్పాటు చేస్తామని ఇలాంటి ప్రజా సంక్షేమమే కెసిఆర్ ధ్యేయమని ప్రజలకు వివరించారు. ఈ ప్రచార సభల్లో భాగంగా గ్రామ గ్రామాన హనుమంతు షిండేకు భాజా భజంత్రీలతో ప్రజలు స్వాగతిస్తూ ప్రత్యేకంగా మహిళలు ఎమ్మెల్యేకు హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల జడ్పిటిసి, ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న హనుమంత్ షిండే

నగదు స్వాధీనం



నగదు పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని నర్సింగ్‌రావుపల్లి చౌరస్తా వద్ద గల అంతర్రాష్ట్ర జిల్లా చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. వాహనాల తనిఖీల్లో హైదరాబాద్ నుంచి జాతీయ రహదారి 161 మీదుగా నాసిక్ వెళ్తున్న కారులో రూ.లక్ష పట్టుబడినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో డబ్బు సీజ్ చేసి ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రమాదానికి గురైన వ్యక్తికి ఆర్థిక సాహాయాన్ని ఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి శుక్రవారం ఆయన నివాసంలో అందజేశారు. మాందాపూర్ గ్రామానికి చెందిన మొగుళ్ళ మహేష్ అనే వ్యక్తికి కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌కు గురికాగా మెరుగైన చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం కొరకు ఎస్ఆర్ ఫౌండేషన్ అధినేతను సంప్రదించారు. ఆయన వెంటనే స్పందించి ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల వైస్ కప్పెర రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, మాందాపూర్ గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సేవచేశాను.. ఆశీర్వదించండి

- ఎల్లారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్

నవతెలంగాణ-రామారెడ్డి

గత ఐదు సంవత్సరాల్లో ఒక సంవత్సరం ఎన్నికలు, రెండు సంవత్సరాలు కరోనా పోయిన మిగతా రెండు సంవత్సరాల్లో అందుబాటులో ఉండి నియోజకవర్గ ప్రజలకు సేవ చేశానని, ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఎల్లారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని కన్నాపూర్ తాండ, కన్నాపూర్, గొల్లపల్లి, రంగంపేట, మోషన్‌పూర్‌తో పాటు ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల అభివృద్ధికి బిఆర్ఎస్ కృషి చేసిందన్నారు. పోడు భూముల సమస్య పరిష్కరిస్తామన్నారు. మదన్ మోహన్‌రావు పంపిణీ చేసిన నఖిలీ బిందెల లాగే పరిపాలన ఉంటుందని, కళ్యాణలక్ష్మితో పంపిణీ చేసిన నాణ్యమైన చీరల్లా మా పరిపాలన ఉంటుందన్నారు. గ్రామాల్లో ఉండే కాంగ్రెస్ కార్యకర్తలను అవమానపరుస్తూ, పట్టించుకోకుండా కడప, కర్నూల్ నుంచి మనుషులతో ప్రచారం నిర్వహిస్తున్నాడని ఆరోపించారు. అది చేస్తాం ఇది చేస్తామని గంగి రెద్దులా డబ్బు సంచులు పట్టుకొని వస్తారని తీసుకొని కారుకు ఓటేయాలని సూచించారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు ఫెయిల్ అయ్యాయని, మూడు, నాలుగు గంటల కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా, 24 గంటలు ఉచితంగా ఇచ్చే ప్రభుత్వం కావాలా ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ఆయన కరీంనగర్ నుండి వచ్చారని, స్థానికులుగా సేవచేసే వారిని గుర్తించాలని అన్నారు. కన్నాపూర్ బ్రిడ్జి నిర్మాణం మంజూర అయిందని, కన్నాపూర్ నుండి రామారెడ్డి రోడ్డును అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ రవీందర్రావు, నాయకులు చందర్, రాజనర్సు, పాల మల్లే, సంజీవ్, నారాయణరెడ్డి, పడిగెల శ్రీనివాస్, ఉమాదేవి దత్తాత్రే, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న జాజాల సురేందర్

వికలాంగ విద్యార్థులు వ్యాయామం తప్పనిసరి

నవతెలంగాణ-పిట్లం

వికలాంగ విద్యార్థులు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ, వ్యాయామాలు నిర్వహించుకోవాలని డాక్టర్ విశాలాక్షి తెలిపారు. శుక్రవారం మండలంలోని భవిత సెంటర్లో విద్యను అభ్యసిస్తున్న 8 మంది వికలాంగ విద్యార్థులకు ఉచిత ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించి ఇంటి వద్ద వ్యాయామం, సులభతరమైన చిన్నచిన్న ఆసనాలు చేయించినట్లయితే వైకల్య లోపం కలిగిన అవయవాలు కొద్దిమేరకు బలపడి వారి పనులను వారు చేసుకునేట్లు అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ దేవి సింగ్, ఉపాధ్యాయులు కమల్, కిషోర్, గంగాధర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వికలాంగులకు చికిత్స చేస్తున్న వైద్యులు

కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్

బీఆర్ఎస్ పార్టీకి చెందిన మేజర్ గ్రామ పంచాయతీ సాలూర గ్రామ సర్పంచ్ బుయ్యాన్ చంద్రకళ శుక్రవారం తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఆమెతోపాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కే.జీ.గంగారాం, లింగాయత్, నాయకులు గంగాధర్, సొసైటీ డైరెక్టర్లు హెుట్లప్పా, సంగెపు భూమయ్య, లింగాయత్ సమాజ్ సాలూర ప్రెసిడెంట్ శివ, పూజ శంకర్‌రావు, రజక సంఘం అధ్యక్షుడు మల్లెపూల లక్ష్మణ్, చిప్ప గోపి, ముదిరాజ్ సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తూము పద్మ, మాజీ జడ్పీటీసీ లావణ్య, కౌన్సిలర్ శరత్‌రెడ్డి, గంగాశంకర్, రమేష్, మహేష్, సాలంపాడ్ రవి తదితరులు పాల్గొన్నారు.

మంగళ్‌పహాడ్‌లో కాంగ్రెస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, నాయకులు తాటి సంతోష్ గౌడ్, కరుణీకర్‌గౌడ్, జయారాం, తదితరులు పాల్గొన్నారు.

వర్నిలో బీఆర్ఎస్ మైనార్టీల ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ-వర్ని

మండలంలోని పలు కాలనీలో మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు ఓటు వేసి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రచార కార్యదర్శి సత్తార్ కోరారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన, సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు హైమద్, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యువకుల ఇంటింటి ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువకులు మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు పోటీ చేస్తున్నందున కారు గుర్తుకు ఓటువేసి కామారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. వాహనంలో పాటల ద్వారా ప్రచారం చేపట్టారు. ఓటర్లకు అర్థమయ్యే విధంగా ప్రచారం నిర్వహించారు.

హనుమంతు షిండేకు హారతులతో ఘనస్వాగతం

నవతెలంగాణ-మద్నూర్

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంతుషిండేకు శాఖాపూర్ గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ ఎం.కె పటేల్ ఆధ్వర్యంలో భాజా భజంత్రీలతో మహిళలు మంగళారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ముఖ్యంగా మహిళలు మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామంలోని వాడవాడలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

బిచ్కుందలో బారడి పోచమ్మ పండుగ

నవతెలంగాణ-బిచ్కుంద


బోనం ఎత్తుకున్న మహిళ

బిచ్కుంద మండల కేంద్రంలో బారడి పోచమ్మ ఆలయం వద్ద బోనాల పండుగ ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం దీపావళి పండుగ అనంతరం వచ్చే మొదటి శుక్రవారం ఈ బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ప్రతి ఇంటి నుంచి మేలతాలాలతో మహిళలు బోనాలను ఎత్తుకుని ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి సమర్పించారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా ప్రజలతో కిక్కిరిసిపోయింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో సందడి నెలకొంది. భక్తులకు ఆలయనిర్వాహకులు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.

సాగునీరొచ్చేదెలా..?

- అధ్వాన్నంగా కాలువ దుస్థితి
- ఎన్నికలలో ఇరిగేషన్ అధికారులు బిజీబిజీ

నవతెలంగాణ-వర్ని(చందూర్)

చందూర్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామ శివారులో గల చిన్న కాలువలో పిచ్చిమొక్కలు, పొదలు ఏపుగా పెరగడంతో సాగు నీరు వచ్చే పరిస్థితి లేదు. దీంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. నిజాంసాగర్ ప్రధాన కాలువ నుంచి డిస్ట్రిబ్యూటర్ 38 (ఎ) కాలువకు నీరు వస్తుంది. అక్కడి నుంచి చిన్నకాలువ ప్రారంభమవుతుంది. అయితే ఈ కాలువ మరమ్మతులకు నిధులు గత 3 ఏండ్ల క్రితం మంజూరు అయ్యాయి. కాలువ మొదటి భాగంలోనే సీసీ నిర్మాణం జరిగింది. మిగతా సుమారు 6 కిలోమీటర్లు వరకు నిర్మాణం చేపట్టకపోవటంతో సాగునీరు వచ్చే చిన్న కాలువ పూర్తిగా పొదలతో, మట్టితో పూడుకుపోయింది.

సాగర్ నీరు వదిలినా నీరు రావటం లేదు..

ప్రధాన నిజాంసాగర్ కెనాల్ నీరు విడుదల చేసినా నీరు యాసంగి పంటలకు అందేలా లేదు. చిన్న కాలువ కింద 250 ఎకరాల ఆయకట్టు ఉంది. ఆ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే కొందరు రైతులు నారుమళ్ల వేశారు. నీరు లేక ఇబ్బందిగా మారిందని రైతులు పేర్కొంటున్నారు. ఎన్నికల వేళ ఇరిగేషన్ అధికారులు పూర్తిగా కాలువల పరిశుభ్రత మరిచారు. దీంతో సమస్యను ఎవరికి చెప్పాలో తెలియక రైతులే సాగునీరు వచ్చేలా అక్కడక్కడ పొదలను, మట్టిని తీశారు. అయినా పూర్తిస్థాయిలో


పిచ్చిమొక్కలతో అధ్వాన్నంగా మారిన కాలువ

పొదలు తొలగించకపోవడంతో సాగునీరు అంతగా రావటం లేదని రైతులు చెబుతున్నారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి సాగునీరు కాలువ వెంబడి వచ్చేలా కాలువను శుభ్రం చేయించాలని రైతులు కోరుతున్నారు.

ప్రతి ఓటరుకు స్లిప్పు..

- ప్రతి కుటుంబానికి ఓటరు గైడ్ పుస్తకం
- పంపిణీ పక్కాగా జరిగేలా పర్యవేక్షించాలి
- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పులు, ప్రతి కుటుంబానికి ఒక ఓటరు గైడ్ పుస్తకం పంపిణీ జరిగేలా పర్యవేక్షించవలసినదిగా జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ సెక్టోరల్ అధికారులకు సూచించారు. శుక్రవారం కామారెడ్డి ఆర్.డి.ఓ. కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సెక్టోరల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజలకు ఓటరు స్లిప్పుల పంపిణీ, సి-విజిల్ యాప్ ప్రాముఖ్యత, 30న పోలింగ్ రోజు తప్పక ఓటు వేయడం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. బూత్‌స్థాయి అధికారులు తమ వెంట ఓటరు జాబితాను తీసుకెళ్ళి ప్రతి రోజు వంద నుంచి 120 ఇళ్లు తిరిగి ఓటరు స్లిప్పులు, ఓటరు గైడు అందించడంతో పాటు సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఫిర్యాదు చేయుట, ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ డబ్బు, మద్యం పంపిణి చేయుట ఎన్నికల నియమావళికి నేరమని అవగాహన కలిగించాలని అన్నారు. ఈ నెల 30న ఓటర్లందరూ తమ బాధ్యతగా


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి జితేష్ పాటిల్

తప్పక ఓటు వేసేలా బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అవగాహన కలిగించాలని, సెక్టోరల్ అధికారులు ప్రతి రోజు వారి పనితీరును పర్యవేక్షిస్తూ త్వరగా ఓటరు స్లిప్పులు పంపిణీ జరిగేలా చూడాలన్నారు. ఈవీఎంల కమీషనింగ్‌లో పూర్తి సెక్టోరల్ అధికారుల బాధ్యత కీలకమని, పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజు అదనపు ఈవీఎంలతో ప్రెసిడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను అందుబాటులో ఉండి ఏ సాంకేతిక సమస్య తలెత్తినా మార్చాలని అన్నారు. ఏమైనా సందేహాలుంటే ఈ నెల 23, 24న ఈ.సి.ఐ.ఎల్ నుండి వచ్చే ఇంజనీర్లతో సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. పోలింగ్ బూతులతో అన్ని సదుపాయాలను మరొకసారి పరిశీలించుకోవాలని, సమయమవుతున్న ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రాకుంటే విషయం తెలుసుకొని సమస్య ఉంటే వెంటనే రిటర్నింగ్ అధికారికి తెలపాలన్నారు. వెబ్ కాస్టింగ్‌తో పాటు సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ సరళిని పరిశీలిస్తుంటారని, ఎటువంటి ఎం.సి.సి. ఉల్లంఘన లేకుండా తటస్థంగా, నిజాయితీగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ లత, సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికై బోనమెత్తారు..
సమస్యలపై ప్రశ్నించారు..


మాట్లాడుతున్న మహిళలు

నవతెలంగాణ- రామారెడ్డి

ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారం కోసం బోనమెత్తిన మహిళలు, అదే నాయకుడిని తమ సమస్యలపై ప్రశ్నించారు. దళితబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గ్రామంలో పూర్తిగా సిసి రోడ్లు నిర్మించలేదని మండలంలోని కన్నాపూర్ మహిళలు, గ్రామానికి ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. స్థానిక సమస్యలను పరిశీలించే వారికే ఓటేస్తామని తేల్చిచెప్పారు.

బోధన్‌లో బీఆర్ఎస్ పార్టీని ఓడించాలి

- జేఏసీ కన్వీనర్ గోపాల్ రెడ్డి
- బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన ఉద్యమ నాయకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయకుండా ఓడించాలని తెలంగాణ జేఏసీ కన్వీనర్, బీఆర్ఎస్ నాయకులు గోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శివరాజ్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని రైస్ మిల్లర్స్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయితే అందరికీ మంచి జరుగుతుందని భావిస్తే ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా తెలంగాణ తయారైందని వారు అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందడానికి బీఆర్ఎస్ పార్టీకి 10 సంవత్సరాలు అధికారం ఇస్తే డబ్బు సంపాదనే ధ్యేయంగా అవినీతిమయం పార్టీగా తయారైందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేరలేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ హామీ, మూడెకరాల భూపంపిణీ, నిరుద్యోగ భృతి, రుణమాఫీ అసంపూర్తిగా మిగిలాయని అన్నారు. బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సంపాదనే ధ్యేయంగా పరిపాలన చేస్తున్నారని, ఈ దోపిడి పాలన కొనసాగకుండా ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసి ఓడించాలన్నారు. ఈ దోపిడి పాలనకు సమర్ధించలేకనే తాము బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇసుక, మొరం దోపిడి ఎక్కువైందని, మంజీరా పరివాహక ప్రాంతంలో ఇసుక దోపిడీ విచ్చలవిడిగా జరగడం వలన బోరు బావులు


మాట్లాడుతున్న నాయకులు

వట్టిపోతున్నాయని ఆరోపించారు. రైతుల వద్ద తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన ధాన్యం తీసుకోలేదని, రైతుల వద్ద నాలుగు కిలోల తరుగు పేరుతో ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ శివరాజ్ మాట్లాడుతూ బోధన్ పట్టణంలో పార్టీ బలహీనంగా ఉందని పార్టీ బలోపేతం కోసం తనతో కలిసి రావాలని తనకు సముచిత స్థానం కల్పిస్తానని ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ హామీ ఇచ్చిన అది చేయలేదన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పరిపాలన సాగలేదని, నిరుద్యోగులు ఆత్మహత్యకు పాల్పడితే తెలంగాణ ప్రభుత్వం వారి వ్యక్తిత్వంపై మచ్చ వేసి కుటుంబీకుల మనోవేదనకు కారణమయ్యారని అన్నారు. ఈ అవినీతి పాలనకు ఓడించడానికి పార్టీకి రాజీనామా చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మండల రైతు సమితి సభ్యులు మహేందర్ రెడ్డి, తుడుం రాములు, అమరయ్య, శ్యామ్, సాయిలు పాల్గొన్నారు.

బహుజనుల ఓట్లే కీలకం

- బీఎస్పీ అభ్యర్థి అమర్‌నాథ్ బాబు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో ఏ పార్టీల అభ్యర్థులు గెలవాలన్న బహుజనుల ఓట్లే కీలకమని కావున ప్రతి ఒక్కరూ తప్పకుండా బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని బీఎస్పీ అభ్యర్థి అమర్‌నాథ్ బాబు అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని అప్పా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ పెద్దల గౌరవానికి భంగం కలిగించకుండా, భావితరాల కోసం సమిష్టిగా పనిచేయాలని కోరారు. ప్రజాస్వామిక వాదం కోసమే పనిచేయాలన్నారు. ఎన్నికల్లో గెలుపుకోసం ఒక్క ఓటు చాలని ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఐదుగురు కార్యకర్తలు సైనికులుగా తయారవ్వాలన్నారు. ప్రజల సమస్యలపై, ఆపదలో తాను నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ప్రభుత్వానికి ఇవ్వవలసిన ధాన్యం ఇవ్వకుండా కోట్ల రూపాయలు బాకీపడ్డారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వద్ద కూడా ఎమ్మెల్యేకు తగిన ప్రాధాన్యత లేదని, దాంతో బోధన్ అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గానికి ఎలాంటి పని చేయలేదన్నారు. కనీసం బోధన్‌లో ఇల్లు లేని సుదర్శన్‌రెడ్డి బోధన్ ప్రజలకు ఏం సేవ చేస్తారని ఎద్దేవా చేశారు. బిజెపి అభ్యర్థి మోహన్ రెడ్డి ఒక దళారి నాయకుడని విమర్శించారు. అలాగే శనివారం ఎల్లారెడ్డిలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సభ కార్యక్రమానికి బోధన్ నియోజకవర్గం నుండి కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో బోధన్ అసెంబ్లీ ఇన్చార్జ్ సింగిడి పాండు, జిల్లా ఇంచార్జ్ గైని గంగాధర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామచందర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర జోనల్ ఇంచార్జ్ అర్చన, మండల బాధ్యులు గంగాధర్, సాయిలు, శంకర్, భూషణ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఎస్పీ అభ్యర్థి అమర్‌నాథ్ బాబు